తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

సోమవారం
6 మే 2024

పేజీలు : 08

Follow :

## విద్యార్థులు దేశానికి

# పట్టుకొమ్మలు





### కళాశాలలు దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలి

- రక్షణ మంత్రి సలహాదారు జి.సతీష్ రెడ్డి
- ఘనంగా టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం
- మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని

**మహేశ్వరం,మే5 (జనం సాక్షి) :**
మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా డిఆర్ డిఏ డైరెక్టర్ రక్షణ మంత్రి సలహాదారు జి.సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భముగా కళాశాల ఛైర్మెన్ తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ టి . కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి నేటికి 22 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందానికి శుభాభివందనం అడిగిన వెంటనే కళాశాల వార్షికోత్సవం ముఖ్యఅతిథిగా విచ్చేసినందుకు సతీష్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మందమల్లమ్మ రోడ్ కానీ ఆర్‌సిఏ రోడ్డు కానీ

మిగతా 2లో..



## అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి మే 05( జనంసాక్షి ):**
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పలు చర్చిల పాస్టర్ల ఆహ్వానం మేరకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం కెపిహెచ్బి కాలనీలోని పలు చర్చిల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాలనీ రోడ్ నెంబర్ వన్ లోని ట్రినిటీ లూథరన్ చర్చి, లార్డ్ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిల్లో అదివారం ప్రార్థనల్లో రమేష్ పాల్గొన్నారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. మల్కాజ్గిరి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతను గెలిపించాలని కోరారు. సునీత ఓ మహిళగా ఎంతో అనుభవజ్ఞురాలు నిబద్ధతతో రాజకీయాలు నిర్వహిస్తున్నారని తప్పనిసరిగా ఆమెను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల మైఖేల్, జార్జ్ హెర్బర్ట్ కొడారి ఏసు పాదం ప్రేమ మూర్తి తిమోతి సునీత హెర్బట్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రాజపుత్, శివ చౌదరి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ కష్టాలు తెచ్చింది

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి జ్ఞానేశ్వర్.

మర్పల్లి మే 05 (జనం సాక్షి) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రైతులకు మోసం చేశారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఫంక్షనాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఐదు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను పూర్తిగా మరచి పాలన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. జిల్లా బిఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ అధికార పార్టీ చేసే బెదిరింపులకు భయపడవద్దని, కార్యకర్తలకు అండగా మేమున్నామని అన్నారు. అధికార పార్టీ వారు వారిపై నమ్మకం లేకే ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని దేవుళ్ళపై ఒట్టేసి చెప్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి గౌడ్, కార్తీక్ రెడ్డి, జెడ్పీటీసీ మధుకర్, ఎంపీపీ బంట్టు లలిత రమేష్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ మేంబర్ సోయల్ షరీఫ్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మధుకర్, నాయబ్ గౌడ్, బిల్కల్ శ్రీనివాస్, అశోక్, మర్పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గాఫర్, జిల్లా, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఓటుతో ఢిల్లీలో బిసి గళం వినిపించాలి

- మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ దీపనర్సింలు
- పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ వైస్
- ఛైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు
- ప్రమోదినిరెడ్డితో కలసి ఇంటింటి ప్రచారానికి శ్రీకారం



తాండూరు మే 5(జనంసాక్షి)బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ లో బిఆర్ఎస్ పార్టీని బలపర్చాలని మున్సిపల్ వైస్-ఛైర్ పర్సన్ పట్లోళ్లదీప నర్సింలు అన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశానుసారం కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా తాండూరు పట్టణంలోని సాయిపూర్ 9వ వార్డులో పట్లోళ్ల నర్సింలు జడ్పీటీసీ ప్రమోదినిరెడ్డితో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నేరుగా ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని బిసి నాయకుడుకి అవకాశం ఇవ్వాలని కోరారు. తాండూరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థికి మెజారిటీ ఇచ్చి గెలిపించి ఢిల్లీ పార్లమెంట్ సాక్షిగా బిసి నినాదం వినిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలువార్డ్ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ జన్మదినం

**రాజేంద్రనగర్, మే5 (జనం సాక్షి)**

రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ జన్మదినం సందర్భంగా డివిజన్లో మాజీ కార్పొరేటర్ టీ ప్రేందాస్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు టి ప్రేమ్ గౌడ్ ఆధ్వర్యంలో దుర్గా నగర్ దుర్గా మాత దేవాలయం దగ్గర కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేశారు. ఈ కార్యక్రమం లో,టి రాము గౌడ్, గుమ్మడి కుమార్, రఘు యాదవ్, డి రమేష్, రాజేష్ యాదవ్, కె యాదగిరి, ఎం వెంకటేష్, లక్ష్మిరాజ్, వజ్రమ్మ, బుదేవి, రాజు ముదిరాజ్, సన్నావుల్, అతవుల్ ఫహీమ్, గట్టయ్య, బి శ్రీనివాస్, లక్ష్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తంగడపల్లిలో ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణం



**చేవెళ్ల,మే 05 (జనంసాక్షి)**
చేవెళ్ల మండల కేంద్రంలోని తంగడ పల్లి గ్రామంలో రెండవ రోజు కొనసాగుతున్న శ్రీ మల్లికార్జున వార్షికోత్సవం స్వామివారిని దర్శించుకుని నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం మల్లన్న స్వామి వారి కళ్యాణం కనుల పండుగగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కుర్మా సంఘం ఉపాధ్యక్షులు సదానందం కుర్మా మాట్లాడుతూ...గొల్ల కురుమల యాదవులకు గ్రామ గ్రామాన తమ ఆరాధ్య దైవమైన మల్లన్న స్వామి ఉత్సవాలను దిన్విజయంగా నిర్వహిస్తున్నారు, ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు, ప్రతి గ్రామంలోని ప్రజలందరూ కూడా సుభిక్షంగా ఉండాలని, దైవ కార్యక్రమం నిర్వహించాలంటే గొల్ల కురుమ యాదవులను ఆదర్శంగా తీసుకొని గ్రామంలోని గ్రామ దేవత ఉత్సవాలను ప్రత్యేక పూజలు నిర్వహించే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు నర్సింలు, మండల కురువ సంఘం ఉపాధ్యక్షులు దండు సత్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నపు వసంతం, జనార్దన్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ గౌడ్,మల్లేశం, కుమార్, శ్రీశైలం ,నర్సింలు,గుడి సేవకులు, మాణిక్యం, కుమార్ ,లక్ష్మయ్య ,నర్సింలు, రాములు, మల్లేష్, శ్రీశైలం, గోగుపల్లి రాఘవేందర్, శంకర్, శేఖర్,పాండు, మల్లేశం, మహేందర్,కుమార్, రమేష్ , రవీందర్,శేఖర్, సాయి కిషోర్, అశోక్, చింటూ,విష్ణువర్ధన్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పెద్దలు గ్రామ చిన్నులు గ్రామస్తులు వివిధ సంఘాల నాయకులు పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## చర్లపల్లిలో బిజెపి ఇంటింటి ప్రచారం

**కాప్రా, మే 5 (జనంసాక్షి) :**
చర్లపల్లి డివిజన్ పరిధిలోని శుభోదయం కాలనీ, సోనియా గాంధీ నగర్, గణేష్ నగర్, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి నాదం, కాసుల సురేందర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, చల్లా ప్రభాకర్ ఆర్ వెంకులు, హరి నాయక్, విద్యాసాగర్, రాజేష్ వంశరాజ్, దయానంద్, పి రాజు, నవీన్, జనార్ధన్, పాండు, సహదేవ్ గౌడ్, ఎన్ శివ, డివిజన్ సీనియర్ నాయకులు, కోఆర్డినేటర్లు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా, బీఆర్ఎస్ నుండి భారీగా కాంగ్రెస్‌లోకి చేరికలు



**రాజేంద్రనగర్, మే5 (జనం సాక్షి)**
లోక్సభ ఎన్నికల సమీపిస్తుండడంతో నియోజకవర్గంలో భాజపా , బీఆర్ఎస్ పార్టీల నుండి భారీగా యువకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం రాజేంద్రనగర్ డివిజన్ లో రాజేంద్రనగర్ హెడ్ క్వార్టర్ లో బిజెపి పార్టీ నుండి భారీ ఎత్తున 200 మంది ఉప్పర్ పల్లి నుండి 50 మహిళలు యువకులు కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ సమక్షంలో ఎం. మహేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.నియోజకవర్గ ఇంచార్జ్ బొంతు రామ్మోహన్ రాజారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజు రాజేంద్రనగర్ డివిజన్ కోఆర్డినేటర్ పలుగు చెరువు మహేష్ , వర్రీ లలిత్,అనుముల జాన్ పాల్ చలసాని విష్ణు మూర్తి, రాపోలు సత్తయ్య, డివిజన్ గ్రామ విలేజ్ అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్, భరత్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, నారాయణ ముదిరాజ్, బ్లాక్ అధ్యక్షులు ఖాలేద్, మహిళా విభాగం బ్లాక్ అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి ,శ్రీనివాస్, మహేందర్ రెబల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ అభివృద్ధి పథకాలు సాధ్యం

**కాంగ్రెస్ హయాంలో మహిళలకు పెద్దపీట.**
మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్.

తాండూరు మే 5(జనంసాక్షి) కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ అభివృద్ధి పథకాలు సాధ్యమవుతాయని మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్ పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 23వ వార్డులో మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని గుర్తు చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి అధిక మెజార్టీతో గెలిపించుకుం దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత్ కుమార్ రెడ్డి ,సిద్ధు, శివ, శ్రీనివాస్, మహిళా నాయకులు మాధవి, మంజుల, శ్రీదేవి తోపాటు వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తున్న రజక అభ్యర్థులను గెలిపించాలి - గోపి రజక



జవహర్ నగర్ మే 5, జనం సాక్షి
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ నగర్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సాంబరాజు కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్నగర్ పార్లమెంట్ స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థి నడిమింటి శ్రీనివాస్ హార్మోనియం గుర్తుతో ,భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి బీఎస్పీ పార్టీ అభ్యర్థి అయితరాజు అభయంధర్ ఏనుగు గుర్తుతో ,ఖమ్మం పార్లమెంట్ నుంచి స్వతంత్ర అభ్యర్థి ఉల్లెంగల యాదగిరి రోడ్డు రోలర్ గుర్తు నుంచి పోటీ చేస్తున్న వారిని ఆయా పార్లమెంట్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓటర్లు వారికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి లోక్ సభకు పంపించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల గొంతుకలుగా మన హక్కులకై ,సంక్షేమ పథకాలకై,రాజకీయ వాటకై ,మన చట్టాలను తయారు చేసుకునే అవకాశం వారికి ఇవ్వాలని కోరారు. రజకుల సత్తా ఏంటో ఓటు ద్వారా తెలియజేసి మన అభ్యర్థులను గెలిపించి ఐక్యతను చాటాలని వారన్నారు. సమావేశంలో రాష్ట్ర యూత్ కార్యదర్శి కొండ్రాతి రమేష్,రాష్ట్ర యూత్ మీడియా సెక్రటరీ రాపర్తి అజయ్, జిల్లా యూత్ అధ్యక్షులు అర్రొల్ల కన్నయ్య,అలుగునూరి సుభాష్, అలుగునూరి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా భాజపా అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిద్దాం



**రాజేంద్రనగర్, మే5 (జనం సాక్షి) :**
చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఆదివారం అత్తాపూర్ డివిజన్ సాయి నగర్, మారుతి నగర్, శివాజీ నగర్ బస్తీల్లో భాజపా నాయకులు గడపగడపకు భాజపా మేనిఫెస్టోలోని కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్లలో అవినీతి రహితమైన పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై దేశ ప్రజలతోపాటు ప్రపంచ దేశాలు సైతం హర్షిస్తున్నాయని దేశ ప్రగతి కోసం దేశంలో ప్రధాని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య, డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్, ఎస్. వెంకటేష్, విజయ్ కుమార్, జగన్, సిద్ధేశ్వర్ , రాజు ,వెంకటరెడ్డి, ముఖేష్ శశికాంత్ శర్మ, ఉమా, సరిత, విజయలక్ష్మి గాయత్రి, విజయరావత్, వేణు, శేఖర్ జిత్తుబాయి, శ్రీపాల్ రెడ్డి, కిట్టు, కిరణ్, లవ్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన గుండాల గ్రామంలోని వివిధ పార్టీ నాయకులు



చేవెళ్ల, మే 05 (జనంసాక్షి) కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా వివిధ పార్టీల నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. గుండాల సహకార సంఘం చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇంచార్జి పామేన భీమ్ భరత్ సమక్షంలో ఆదివారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుండాల మాజీ సొసైటీ చైర్మన్ పోలీస్ దయాకర్ రెడ్డి, గంగిడి శ్రీనివాస్ రెడ్డి మరియు 100 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రంజిత్ రెడ్డి గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గుండాల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



కొడంగల్ మే05(జనం సాక్షి):వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం ఇందనూర్ గ్రామములో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి. మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరాలంటే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమన్నారు.ఆగష్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాపి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని తెలిపారు.కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకై కందవాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

చేవెళ్ల,మే 05 (జనంసాక్షి) చేవెళ్ల నా ఆశా నా శ్వాస అంటూ చేవెళ్ల ప్రజల బాగోగుల కోసం పని చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీగా పోటీ చేస్తున్న డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం మనందరిపై ఉందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కదంతొక్కారు. రంజిత్ రెడ్డికి మద్దతుగా ఆదివారం కందవాడ గ్రామంలో సోలిపురం బలవంత్ రెడ్డి, కందవాడ సర్పంచ్ అరుంధతి సాయి రెడ్డి, జెడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి, మల్గారి జనార్దన్ రెడ్డి, షేరి పెంటారెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజఆగి రెడ్డి, సొసైటీ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మి మల్లారెడ్డి, సున్నపు వసంతం, మండల పార్టీ అధ్యక్షులు, ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పెంటయ్య గౌడ్, శేరీ పెంటా రెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు రామస్వామి, ఎర్ర మల్లేష్, బండారి వెంకట్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, సర్పంచులు పడాల ప్రభాకర్, జాంగీర్, ఎంపీటీసీలు ఉప సర్పంచ్లు, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కందవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి రథోత్సవంలో

# కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

- ఆలయంలో ప్రత్యేక పూజలు... జనసంద్రోహం నడుమ స్వామి వారి రథోత్సవం
- కనులపండుగగా శ్రీ భావిగి భద్రేశ్వరుని రథోత్సవం



**తాండూరు మే 5(జనంసాక్షి)**
శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొనిస్వామి వారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ప్రధాన ఘట్టమైనా శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొని రథోత్సంకు పూజలు నిర్వహించారు. పూర్ణకుంభంలో పాల్గొని ప్రత్యేకంగా హారతిఇచ్చి దర్శించుకున్నారు. అనంతరం భక్తి శ్రద్ధలతో భద్రేశ్వర మహారాజ్ కి జై అంటు స్వామి వారిని కొలుస్తు రథోత్సవాన్ని ముందుకు లాగారు. ఆలయం నుండి స్వామి వారి రథోత్సవం భక్తజన సందోహంతో బసవన్న కట్ట వారకు లాగారు. అక్కడి నుంచి తిరిగి స్వామి వారి ఆలయ ప్రాంగణంలో కి తీసుకోచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి ఆశీస్సులతో సర్వం శుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా సకాలంలో వర్షాలు కురిపించి సంవృద్ధిగా పడిపంటలు పండేవిదంగా చూడాలని వేడుకున్నారు. వ్యాపారులకు వ్యాపారం దినదిన అబివృద్ధి చేందాలని స్వామి వాని వేడుకున్నారు. అనంతరం అలయ అర్చకులు వేదమంత్రాలుపఠిస్తు ఎమ్మెల్యే దంపతులకు అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిద పార్టీల నాయకులు ,అలయ ఈఓ ,అలయ అర్చకులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా నవీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**మర్పల్లి ఏప్రిల్ 29 (జనం సాక్షి)** మర్పల్లి మండల మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో మోడీ నాయకత్వంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని భీమా వ్యక్తం చేశారు. జూన్ నాల్గను వెలువడే ఫలితాలలో ఈసారి బిజెపి కూటమి 400 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా నాయకులు నవీన్ కుమార్, రఘుపతి యాదవ్, యాదవ రెడ్డి, బలరాం గౌడ్, జైపాల్, శ్రీమంత్ కుమార్, నర్సింలు యాదవ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

### యశోదలో బ్రెస్ట్ క్యాన్సర్‌పై సింపోజియం

**జూబ్లీహిల్స్, మే 5:** నగరంలోని యశోద హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ బ్రెస్ట్ క్యాన్సర్ సింపోజియం విజయవంతంగా జరిగింది. ఈ సింపోజియంను హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్‌లోని చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ రాఘవన్ శ్రీనివాసన్, ఐపీఎస్ అధికారి శిఖా గోయల్, యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటితో కలిసి ప్రారంభించారు. రొమ్ము క్యాన్సర్ సంరక్షణలో అభివృద్ధి చెందుతున్న వైద్య విధానాలు, సవాళ్లపై నిర్వహించిన ఈ సదస్సుకు మంచి స్పందన వచ్చింది. సర్జికల్ ఆంకాలజిస్ట్, సింపోజియం ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ చినబాబు మాట్లాడుతూ.. ఈ అంతర్జాతీయ సింపోజియం రొమ్ము క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో పరిశోధన, రోగ నిర్ధారణ, చికిత్స పద్ధతుల పురోగతి ప్రదర్శనకు దోహదపడినట్టు తెలిపారు.

# దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

### చేవెళ్ల ఎంపీగా కొండా గెలుపు ఖాయం



**మర్పల్లి మే 05 (జనం సాక్షి)** ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలో చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మన దేశం మరింత అభివృద్ధి చెందాలంటే అది బిజెపితోనే సాధ్యమని అన్నారు. ఈసారి బిజెపి పార్టీ 400కు పైగా ఎంపీలను గెలుచుకొని, అధికారం చేపట్టడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుపై ఓటేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, గ్రామ యువకులు, సీనియర్ నాయకులు గొల్ల నగేష్, వినోద్ కుమార్, బ్రహ్మం, శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, సుధాకర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు.



**శంషాబాద్, మే 5 (జనంసాక్షి ) :**
శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద గోల్కొండ లో ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి నిరటి తన్విరాజు ఆధ్వర్యంలో చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతు తెలుపుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జెడ్పిటిసి నిరటి తన్విరాజు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి తినిపించారు అనంతరం జన్మదిన సంబరాలు ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి నిరటి తన్విరాజు మాట్లాడుతూ చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. గత పది సంవత్సరాలలో గ్రామాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు తమ ప్రభుత్వ హయాంలో నిర్వహించమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి నాలుగు నెలలు పూర్తి అవుతున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. గ్యారెంటీ ల పేరుతో ఓట్లు వేయించుకొని కనిపించకుండా వెళ్ళిపోతారు, గ్రామాల్లో నిత్యం కనిపించే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని జడ్పిటిసి నిరటి తన్విరాజు భరోసా కల్పించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ బుర్కుంట సతీష్, దవణాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, మున్సిపల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు నీరటి రాజు, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, ఎంపీటీసీ యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ స్వరూప గౌడ్, బిఆర్ఎస్ నాయకులు బిక్షపతి, విశ్వనాథం, సహదేవ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశానికి పట్టుకొమ్మలు

వాటన్నింటికీ నిధులు కావాలని నేను అడిగినప్పుడు వెనువెంటనే మంజూరు చేసి రోడ్ల అభివృద్ధికి సహకరించిన సతీష్ రెడ్డి కి కృతజ్ఞతలు సతీష్ రెడ్డి మాట్లాడుతూ 25 ఎకరాలలో సిటీ నడిబొడ్డున ఇంత పెద్ద కళాశాల ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్న యాజమాన్యానికి చైర్మన్ తీగల కృష్ణారెడ్డికి వారి కుమారులకు నా హృదయపూర్వక వందనాలు తెలిపారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన్ భారతదేశంలో కొత్తగా ఎన్నో శాఖ కంపెనీలు వస్తున్నాయి రక్షణ రంగంలో కూడా నిర్మాణాత్మక మార్పులు జరుగుతున్నాయి రక్షణ రంగంలో కూడా ఎన్నో మార్పులతో కూడిన కొత్త కంపెనీలు కూడా రావడం జరుగుతుంది ఇంజనీరింగ్ విద్యార్థులు దేశంలో వస్తున్నవిప్లాత్మకమైన మార్పులకు అనుగుణంగా ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కోర్సులలో చాలా కొత్త కోర్సులు కూడా రావడం జరిగింది. రక్షణ రంగంలో సమున్నత మార్పులు తీసుకురావడం కూడా జరిగింది ఈ రోజు అనేక పెద్ద దేశాలతోసమానముగా మన భారతదేశం అన్ని రంగాల్లో కూడా పోటీపడే విధంగా తయారైంది. ఏ రంగంలో చూసినా కూడా భారతదేశం ఈరోజు ముందుకు సాగుతు విద్యార్థిని విద్యార్థులు కూడా మంచి విద్యను అభ్యసించి వారి యొక్క తల్లిదండ్రులకు వారి యొక్క కళాశాలకు దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా చదువుకోవాలి.
ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థిని విద్యార్థులు చెడు వ్యసనాలకు పోకుండా మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో టి. కె .ఆర్ కళాశాల సెక్రెటరీ తీగల హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్నాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ అనిత హరినాథ్ రెడ్డి, తులసి రెడ్డి, హరిత రెడ్డి, కాలేజీ ప్రిన్సిపల్స్ హెచ్ ఓ డి లు పాల్గొనడం జరిగినది . అనంతరంవిద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతక కార్యక్రమాలు ఎంతగానో అల్లరించాయి.

### బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలు

## ఘనంగా నిర్వహిస్తాం : కౌలే జగన్నాథం




**ఎల్బీనగర్, మే5 (జనం సాక్షి) :** శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన ఉత్సవాల సన్నాహక సమావేశం కోఠిలోని బిసి సాధికారత భవనంలో ఆదివారం నాడు అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలే జగన్నాథం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈనెల 17వ తేదీ నాడు ఉప్పల్ భగాయత్ లోని విశ్వకర్మ భవన నిర్మాన ప్రాంగనంలో నిర్వహించ తలపెట్టిన శ్రీ శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధనోత్సవం గురించి చర్చించడం జరిగింది.. ఇందుకుగాను ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలనితెలంగాణ రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణ – విశ్వకర్మలకు సంబంధించిన పంచదాయిల వివిధ సంఘాల నాయకులు అందరూ పాల్గొనాలని మీటింగును ఇదే బీసీ భవన్లో ఈనెల 7న , మంగళవారం ఉదయం 10 గంటలకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి , విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతోజు బ్రహ్మాచారి , అఖిలభారత విశ్వకర్మ మహాసభ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, యూత్ నాయకులు మేడోజో రామ బ్రహ్మం, బొడ్డుపల్లి మాధవాచారి, తాటికొండ శ్రీనివాసాచారి, యూత్ నాయకులు అభిషేక్, భువనగిరి ఐక్య సంఘం మండల అధ్యక్షులు శ్రీ మునిగంటి బ్రహ్మాచారి, వేదాస్ రాష్ట్ర కోశాధికారి కనపర్తి లక్ష్మయ్య,, విశ్వకర్మ కళామండలి వ్యవస్థాపకులు, గాయకులు విద్యానందాచారి , మరో గాయకులు రవి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయం.



తాండూరు మే 5(జనంసాక్షి)నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన పెద్దేముల్ ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ మంబాపూర్ ఎస్.నారాయన్ రెడ్డి. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన మంగలి నరసింహులు,గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎస్ నారాయణరెడ్డి మృతుని ఇంటికి వెళ్లి భార్య రేణమ్మ, కు తన వంతు ఆర్థిక సాయంగా ఐదువేల రూపాయలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎండీ మైఫుస్, వికారాబాద్ మస్త్యే సహకార సంఘం డైరెక్టర్ టి నరసింహులు, కోటిపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ టి అంజీలయ్య, శివ రెడ్డి,రాములు, నర్సింలు,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు గాడిద గుడ్డు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల పాములాంటివారు

### దేశ అభివృద్ధి నరేంద్ర మోడీ తోనే సాధ్యం : రాజాసింగ్



**తాండూరు మే 5(జనంసాక్షి)** కాంగ్రెస్ ఆర్ గ్యారెంటీ పథకాలు గాడిద గుడ్డు లాంటివని గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రదాన కూడలిలో బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కుడలి ఇందిరాచౌక్ లో స్ట్రీట్ కార్ నర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ మచ్చలేని నాయకులు కోండవిశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. 6 రోజులలో విశేషంగా ప్రచారం నిర్వహించాలన్నారు. రంజిత్ రెడ్డి కోడిగుడ్ల దొంగ అన్నారు. ల్యాండ్ మాఫియా, వేలకోట్ల కరప్షన్ చేసిన దొంగ రంజిత్ రెడ్డి అని విమర్శించారు. ప్రతిఓక్కనియోజవర్గంనుడి కోండాను అశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్, బిజేపి మద్యనే పోటిఅన్నారు.బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒక్కటే అన్నారు. అన్నాఅంటే ముందుకోచ్చే వ్యక్తి కోండ అన్నారు. కాంగ్రెస్ నాయకులు అబివృద్ది లో గాడిద గుడ్డన్నారు.రాహుల్ గాంధీ సుద్దపుస అన్నారు. అలాంటి వ్యక్తి తో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దేశాన్ని సర్వనాశనం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. కేసీఆర్ కుటుంబం జైలుకు వేల్లడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్లపాములాంటి వారని ప్రజలు నమ్మవద్దన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నకర్ణాటకలో హిందూ వులపై దాడులు జరుగుతున్నాయన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసిన మూడోసారి మోదీ ప్రదాన మంత్రి ఖాయమన్నారు. బారతదేశ ప్రజలు నాకుటుంబ సభ్యులు అన్న వ్యక్తి కేవలం మోదీ అన్నారు.

## కలిసికట్టుగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిద్దాం



**రాజేంద్రనగర్, మే5 (జనం సాక్షి) :** చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఆదివారం అత్తాపూర్ డివిజన్ సాయి నగర్, మారుతి నగర్, శివాజీ నగర్ బస్తీల్లో భాజపా నాయకులు గడపగడపకు భాజపా మేనిఫెస్టోలోని కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్లలో అవినీతి రహితమైన పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై దేశ ప్రజలతోపాటు ప్రపంచ దేశాలు సైతం హర్షిస్తున్నాయని దేశ ప్రగతి కోసం దేశంలో ప్రధాని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య, డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్, ఎస్. వెంకటేష్, విజయ్ కుమార్, జగన్, సిద్దేశ్వర్ , రాజు ,వెంకటరెడ్డి, ముఖేష్ శశికాంత్ శర్మ, ఉమా, సరిత, విజయలక్ష్మి గాయత్రి, విజయరావత్, వేణు, శేఖర్ జిత్తుబాయి, శ్రీపాల్ రెడ్డి, కిట్టు, కిరణ్, లవ్ కుమార్ పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో తిరుపతిలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక



**రాజేంద్రనగర్, మే5 (జనం సాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో క్యాడర్ లోని నాయకులు టిఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని క్యాడర్లో నాయకులకు దిశా నిర్దేశం చేశారు. దీంతో కుటుంబ సభ్యుల కోరిక మేరకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.

# రాజాగోపాల్ రెడ్డి నీకు సిగ్గుందా..?

- నేను మార్కెట్ చైర్మన్ ఉన్నప్పుడు మీ అన్న నీళ్లందించేవాడు..
- మీ ప్రాంత బిడ్డను నాకు ఆశీర్వాదం ఇవ్వండి
- భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్



**ఇబ్రహీంపట్నం,మే 05(జనం సాక్షి):** నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పై వ్యతిరేకత పెరిగింది. రాజాగోపాల్ రెడ్డి నీకు సిగ్గుందా..? నేను మార్కెట్ చైర్మన్ ఉన్నప్పుడు మీ అన్న నీళ్లందించేవాడని ఈ సందర్బంగా భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గుర్తు చేశారు. తనను ఎంపీగా ఆశీర్వదించి గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనవుతా. మీ బిడ్డగా, మీ అన్నగా..మీలో ఒకడిగా జీవితాంతం సేవ చేస్తానని ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. ఆదివారం ఇబ్రహీం పట్నం నియోజకవర్గం యాచారం మండల కేంద్రంలో నిర్వహించిన భారీ రోడ్డు షోలో బిఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు,కోలాట బృందాలతో పూలు చల్లుతూ ఆయనకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. జై కేసీఆర్, జై మల్లేశన్న, జయహెూ బీఆర్ఎస్ నినాదాలతో హెూరెత్తించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఎంపీ అభ్యర్థి మాట్లాడారు..ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ పెద్దలు కేసిఆర్ నన్ను పిలిచి ఆశీర్వాదం ఇచ్చి ఇబ్రహీంపట్నం కి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు 35ఇయర్స్ మీ అందరిలో ఒక్కడిగా కలిసి ఉంటున్నా..2014లో అవకాశం వచ్చిన కొంతమంది దుర్మార్గులు ఒకే పార్టీలో నన్ను వెన్నుపోటు పొడిచారు. అధినేత కెసిఆర్ నా క్రమశిక్షణ విధేయత చూసి నాకు ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగింది. రాజాగోపాల్ రెడ్డి వచ్చి మునుగోడులో క్యామ మల్లేష్ ను గుర్తు పడుతారా అని అంటున్నాడటా..నీకు సిగ్గుందా రాజగోపాల్ రెడ్డి? నేను మార్కెట్ చైర్మన్ ఉన్నప్పుడు మీ అన్న నీళ్ల అందించే వాడు అని ధ్వజమెత్తారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కార్ గుర్తు 2వ నెంబర్ పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జంగమ్మ యాదయ్య, మండల పార్టీఅధ్యక్షులు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష, వివిధ గ్రామాల తెరాస నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సొంతగూటికి..

### కాంగ్రెస్‌లోకి దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు

**దౌల్తాబాద్ ఏప్రిల్,05 (జనంసాక్షి)**

సొంతగుటికి చేరిన దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఏ తిరుపతి రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీ ఎత్తున చేరారు.దౌల్తాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రమోద్ రావు , ఎంపీపీ విజయ్ కుమార్ , పాక్స్ చైర్మన్ వెంకట్ రెడ్డి మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి,





మల్లేశం చల్లాపూర్, భగవంత్, దౌల్తాబాద్ మండల నలుగురు ఎంపీటీసీలతో పటు బలంపేట్, గుండాల, చల్లాపూర్, గ్రామంలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, బారి ఎత్తున 100 ల మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరరు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రావ్, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి, జంగం వీరన్న, సత్యపాల్, ఎంపిటిసి దస్తాప్ప మంజుల,నర్సింహా, హన్మంత్ బలంపేట,మాటూరు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించేలా భారాసను గెలిపిద్దాం



**రాజేంద్రనగర్, మే5 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా ఆదివారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు . కాంగ్రెస్ అంటేనే కరువు అని మళ్ళీ పాత రోజులు గుర్తుతెస్తున్నారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించి వ్యవసాయం దండగ అన్న వాళ్లతో శభాష్ అనిపించుకున్న గత కేసీఆర్ ప్రభుత్వం. పార్లమెంట్ లో తెలంగాణ మన గొంతు వినపడాలి మన హక్కులూ మనం కాపడుకోవాలి అంటే బీఆర్ఎస్ కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో కార్యకర్తలు పుంజాల సాయి గౌడ్, డాక్టర్ రవీందర్, కోరణి ప్రీతంరాజ్ యాదమ్మ యాదవ్, వీరపల్లినవీన్ కుమార్ , సాయి, బండ్ల నరేందర్ ,సుబ్బారావు, కిరోసిన్ రాజు, రగడం పల్లి శ్రావణ్ , సయ్యద్ ముజమిల్ అహ్మద్, రఘు ముదిరాజ్, పట్నం నరేష్, రఘు గౌడ్ ,కావలి గిరి, కట్టెల మండి గౌతమ్, దేవదాస్, తనీష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



**మహేశ్వరం, మే 5 (జనంసాక్షి) :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30 వ వార్డు 35 13 ప్రశాంత్ నగర్ ఫేస్ 1 మురళి కృష్ణ నగర్ భాగ్య కళానగర్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మీర్పేట్ మాజీ ఎంపీటీసీ దేరంగుల యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం వారి సతీమణి సీతా రంజిత్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకులు నేరెళ్ల శారద కృష్ణ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద ఎత్తున మెజార్టీ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి 6 గ్యారంటీ అమల్లో భాగంగా ఇప్పటికే నాలుగు గ్యారంటీలో అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి బలం చేకూర్చాలని తీగల కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు పలువురు కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఘనంగా పలువురు మహిళలు మంగళ హారతులతో సీతా రంజిత్ రెడ్డి కి తీగల కృష్ణారెడ్డి కి స్వాగతం పలికారు.

# కాంగ్రెస్‌తోనే సమానత్వం.. శాంతి సౌభ్రాతృత్వం

- క్రిస్టియన్ మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తా..
- పలు చర్చిల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రత్యేక ప్రార్థనలు

కాంగ్రెస్‌తోనే దేశంలో సమానత్వం శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తుందని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. క్రిస్టియన్ల కోసం ప్రత్యేక స్మశాన వాటికల నిర్మాణానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానన్నారు. క్రిస్టియన్లను కాంగ్రెస్ కాపాడుకుంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తనవంతుగానూ పాటుపడతానని హామీనిచ్చారు. ఆదివారం సంగారెడ్డిలోని పలు చర్చిల్లో నీలం మధు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బ్రీమ్, హస్నో ప్రార్థన మందిరం, సౌందర్య సీయోను చర్చి, మెథడిస్ట్ చర్చి, సిఎస్ఐ, షారోన్ చర్చిల్లో ఆయనతో ఫాదర్‌లు ప్రార్థనలు చేయించారు. ఈ సందర్భంగా నీలంను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్, డిసిసి అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యానారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

సంగారెడ్డి ప్రతినిధి/పటాన్‌చెరు, మే 5 (జనంసాక్షి)














## గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో అన్నివసతులు బాధ్యత తీసుకుంటానని నీలం హామీ

గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్ మెంట్స్, విల్లాస్ లో నెలకొన్న సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు తనవంతుగా బాధ్యత తీసుకుంటానని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం రాత్రి సమావేశం పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని విజన్ ఉర్జిత్ విల్లా కమ్యూనిటీ, త్రిపుర గేలక్సీ అపార్ట్‌మెంట్స్, నైబర్ ఉడ్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులతో ఎంపీ అభ్యర్థి నీలం మధు సమావేశం అయ్యారు. పటాన్‌చెరు ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, ఎలక్షన్ కోఆర్డినేటర్ అశోక్ గౌడ్ హాజరయ్యారు. వారంతా ఆయా కమ్యూనిటీలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను ఎంపీ అభ్యర్థి నీలం మధు దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన ఎంపి అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. ముఖ్యంగా తాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఇంకుడు గుంతలు, సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తెల్లాపూర్‌కు ఎంఎంటిఎస్ రైలు సేవలు పొడగింపు, అలాగే కాలనీల నుంచి రైల్వే స్టేషన్‌కు కనెక్టివిటీకి సరైన రోడ్లు వేసేందుకు దోహదపడతానని చెప్పారు. ప్రత్యేకంగా పాస్ పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటుకు చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. తెల్లాపూర్ పరిధిలో ఉన్న చెరువుల అభివృద్ధికి సైతం కృషి చేస్తానని చెప్పారు. తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నిధులతో పాటు రాష్ట్ర ఇక్కడికి ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఆశీర్వదించి, ఈ పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# బీజేపీతోనే ఓబీసీలకు సంక్షేమం

**హైదరాబాద్, మే 5 (జనంసాక్షి) :** బిజెపి ఓబిసి సామాజిక సమ్మేళనం హైదరాబాద్ పార్లమెంట్ గోల్కొండ జిల్లా కార్వాన్‌లో బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు ఉదయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవి లత, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాజీ ఎంపీసీ కమిషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. నరేంద్ర మోడీ ఓబిసిలను చేసిన సంక్షేమాలను గురించి వివరించారు. జాతీయ బీసీ కమిషన్‌ను చట్టబద్ధత కల్పించింది మోడీ, 27 మంది ఓబీసీ కేంద్ర మంత్రుల నియమించింది మోడీ ప్రభుత్వం. జనాభాలో 50శాతం కానీ ఎక్కువ అన్న ఓబిసివర్గానికి చెందిన వారు మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు పొందారు. 18 వృత్తులకు సంబంధించి పీఎం విశ్వకర్మ యోజన ద్వారా ఓబిసిలకు ఎంతో మేలు జరుగుతుంది. బీసీ ఎస్సీ ఎస్టీ వర్గానికే కాకుండా సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి కూడా 10శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత మోడీదే అని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, బిజెపి ఓబిసి జిల్లా కోఆర్డినేటర్



పూసరాజు, మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ ఘనాతే మోర్చా రాష్ట్ర, కార్యదర్శి మోకాళ్ళ, మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ ప్యారాసాని వెంకటేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ద్విజెర్ సింగ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ఇన్చార్జ్ రవీందర్ సింగ్ కార్పొరేటర్ లాల్ సింగ్ కార్వాన్ అసెంబ్లీ కన్వీనర్ గోవర్ధన్ శ్రీనివాస రామాపురం ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా నర్సింగరావు బిజెపి, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు ముకేశ్ సాగర్, ప్రవీణ్ కుమార్ సుధాకర్ యాదవ్ వివిధ కుల సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



# బీజేపీకి ఓటేస్తే కన్నబిడ్డలా చూసుకుంటాం : సంగీతా రెడ్డి

**హైదరాబాద్, 5 మే (జనంసాక్షి) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలందరికీ సురక్షితమైనటువంటి జీవితాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి ప్రముఖ వ్యాపారవేత్త అయిన డాక్టర్ సంగీతారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆమె కొండాపూర్ లోని హోటల్ మినర్వా గ్రాండ్ లో జరిగిన ఆత్మీయ భేటీలో ఆమె పలువురు ఐటి నిపుణులు, యువతీ యువకులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక బిడ్డ పుట్టినప్పుడు ఎలాగైతే తాము జాగ్రత్తలు తీసుకుంటామో అదే విధంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల గురించి కూడా అంతే జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచన చేశారు. ప్రధాని మోదీ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి



చెప్పారని ఆమె తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలుపుతున్న నరేంద్రమోదీని మరోసారి ప్రధాని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొండా సంగీతారెడ్డి చెప్పారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలు మాత్రమే నిద్రపోతారని. ఆయన రోజుకు దాదాపు 18 గంటలు కష్టపడతారని ఆయనలో ఒక దైవ శక్తి దాగి ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అగ్రరాజ్యాల అధినేతలు కూడా ఇవాళ నరేంద్ర మోదీని విశ్వగురుగా కీర్తిస్తున్నారని ఆమె అన్నారు. దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపిచడానికి నరేంద్రమోదీని, చేవెళ్లను ప్రగతి మార్గంలో పయనించజేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కొండా సంగీతారెడ్డి కోరారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల ప్రాంతంపై ఎనలేని అభిమానమని, అందుకే ఆయన నిత్యం ప్రజా సేవలోనే ఉంటారని ఆమె చెప్పారు. మే 13న జరగనున్న పోలింగ్ లో పెద్ద సంఖ్యలో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు ఉన్నారు.